కర్నూలు । నంద్యాల
వార్త
30 నవంబర్ , 2024 శనివారం పేజీలు 4

## మాతృశిశుమరణాల రేటు జిరో స్థాయికి తీసుకురండి-కలెక్టరు

**: గర్భిణీ స్త్రీ,బాలింతలపై ప్రత్యేక దృష్టి సారించండి**

**నంద్యాల, నవంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి**

నవజాత శిశువులు మృత్యువాత పడకుండా నిరంతరాయంగా పిల్లలను సంరక్షించే బాద్యత వైద్య స్త్రీ శిశుసంక్షేమ శాఖ సిబ్బంది తీసుకోవాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి అదేశించారు. కలెక ్టరేట్ వీడియో కాన్ఫేరెన్సు హాలులో మెటరర్నిటీ అండ్ చైల్డ్ సమావేశములు జరిగింది ఈసమావేశములో డియంహెచ్ఓ వెంకటరమణ డిసిఒహెచ్ డాక్టరు ఝఫరుల్లా ,జిజిహెచ్ గైనకాలజిస్టు డాక్టరు పద్మ,పబ్లిక్ హెల్త్ నరి ్సంగ అఫీపసరు శ్రీదేవి,పోగ్రాం అఫీసరు డాక్టరు శ్రీజ, డిఐజి డాక్టరు ప్రసన్న ఐడిడియస్ పిడి లీలీవతి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భముగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీ ప్రసవ సమయంలో అప్పుడే పుట్టిన నవజాత శిశువును సుంరక్షించు కోవడములో మెళుకువలతో కూడిన శిక్షణ ఇవ్వాలని వైద్య స్త్రీ శిశుసంక్షేమ శాఖ సిబ్బమందిని అదేశించారు. ప్రసవం తర్వాత మాతృ మరణాలు జరిగిన పిల్లలను అనాదాఉ చేస్తున్నామన్నారు. ఇంత పెద్ద ప్రభుత్వ వ్యవస్థ ఉండి కూడా తల్లి బిడ్డలను సంరక్షిచుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడము బాదకరమన్నారు. ఇది నాపని ఇది వాళ్ల పని ఒకరి మీద ఒకరు వేసుకోకుండా సమన్వయముతో పనులు చేసుకుంటూ వెల్లాలని కలెక్టరు అదేశించారు. ఇటీవల తాను అంగన్‌వాడీ కేంద్రం అకస్మికంగా తనికీ చేసినప్పుడు చిన్న గదిని కూడా శుబ్రంపెట్టుకోలేని స్థితిలోవున్నారన్నారు. పిల్లలకు గ్రుడ్లు ఇవ్వడములో పోషన్‌అబియాన్ కిట్ల సరఫరాలో నిర్లక్ష్యపు సమాదానులు ఇస్తున్నట్లు కలెక్టరు తెలిపారు,.ఈ సమావేశములో సంబందిత ప్రాదమిక అరోగ్య కేంద్రాల వైద్యాద్కిగరులు అవా వర్కురుల ఏయనమ్‌యంలు సిడిపిఒల తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయంలో..
## మంత్రి బీసీ దంపతుల.. చండీహోమం

**బనగానపల్లె, నవంబర్29, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆయన సతీమణి బీసీ ఇందిరారెడ్డిలు లోక కళ్యాణం కోసం చండీహోమాన్ని నిర్వహించారు. ముందుగా మంత్రి బీసీ దంపతులు ఆలయానికి చేరుకోగానే ఆలయ ఈవో కామేశ్వరమ్మ, ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి బీసీ దంపతులచే ఆలయ వేదపండితులు పవన్ కుమార్ శర్మ, ఆలయ అర్చకులు ప్రదీప్ కుమార్ శర్మ, రామకృష్ణ శర్మల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు నిర్వహింపజేశారు. అనంతరం వారిచే చండీహోమం నిర్వహించారు. తదనంతరం మంత్రి బీసీ దంపతులకు అమ్మవారి తీర్థప్రసాదాలను, వేద ఆశీర్వచనాలను అందజేశారు. అలాగే అక్కడికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం కోసం.. ఎన్డీఏ ప్రభుత్వం పెద్ద పీట..!

- రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ న్యాయశాఖ మంత్రివర్యులు
- ఆత్మకూరులో జరిగే ఉమామి తబ్లిగే ఇస్తామా పనులను పరిశీలించిన
- మంత్రి ఫరూక్ , కలెక్టర్ రాజకుమారి , ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి



**ఆత్మకూరు నవంబర్ 28 ప్రభాతవార్త :**

నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గంలో 2025 సంవత్సరంలో జనవరి 7,8 ,9 వ తేదీల్లో ఆత్మకూరులో జరగబోయే ఉమామి తబ్లిగే ఇస్తామా ఏర్పాట్లను శుక్రవారం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రి ఎన్.యం.డి ఫరూక్ , నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి , నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మరియు ముస్లిం మత పెద్దలు పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ ఆత్మకూరులో జరగబోయే ఉమామి తబ్లిగే ఇజ్తెమా కు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పిస్తామని ఇస్తామాకు వచ్చే వారు పోలీస్ వారికి రెవెన్యూ వారికి ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారికి అన్ని డిపార్ట్మెంట్ల వారికి సహకరించాలన్నారు ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే అక్కడున్నటువంటి అధికారులకు తెలియజేయాలని తెలిపారు అలాగే ఇస్తామాను జయప్రదం చేయాలని కోరారు గతంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు కర్నూలులో నన్నూరు టోల్ ప్లాజా దగ్గర కూడా ఇస్తామాను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు అప్పుడు చంద్రబాబు నాయుడు ఇస్తామాకు 10 కోట్లు నిధులు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు అప్పుడు అధికారుల సహకారంతో ఇస్తామను జయప్రదం చేయడం జరిగిందని అలాగే మరొకసారి జిల్లాలో ని ఆత్మకూరు ఇస్తామాకు అవకాశం కల్పించడం ఆ అల్లా దయనే అని ఈ అవకాశాన్ని మనమందరం సద్వినియోగం చేసుకొని జయప్రదం చేయాలని కోరారు . అలాగే ఇస్తామాకు వచ్చేవారి కోసం నిర్వాహకులు కమిటీలను ఏర్పాటు చేసుకొని ఎలాంటి అసౌకర్యం కల్పించకుండా కమిటీ వారు అన్ని చర్యలు తీసుకుని అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు అనంతరం జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ఇస్తామాకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అన్ని శాఖల అధికారుల సహకారంతో ముందుకెళ్లాలని కోరారు . కమిటీలను ఏర్పాటు చేసుకొని అందరి కోఆర్డినేషన్ తో పనులు చేసుకోవాలని తెలిపారు ఇస్తామాకు ఇంకా ఏమైనా సౌకర్యాలు కావాలంటే మాకు తెలియజేయాలని అలాగే ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే మా దృష్టికి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ వివరించారు ఈ సందర్భంగా శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నా నియోజకవర్గంలో ఇస్తామాను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని ఏర్పాట్లను , సౌకర్యాలను శరవేగంగా నిర్వహిస్తామన్నారు . ఇస్తామా ను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్ని శాఖలతో కలిసి కోఆర్డినేషన్ తో పనిచేయాలని చెప్పారు మైనార్టీల సంక్షేమం కోసం రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపీట వేసిందని మైనార్టీ అభివృద్ధి సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మాట్లాడుతూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని అలాగే పార్కింగ్ కు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు అలాగే హెల్ప్ డిస్క్ ను కూడా ఏర్పాటు చేస్తామని ఏదైనా సహాయం కావాలంటే అక్కడ అడిగి సమాచారం తెలుసుకోవచ్చని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ ఆత్మకూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి నందికొట్కూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ అధికారి నాగజ్యోతి మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు నీటి సరఫరా విభాగం ఏఈ పకీరయ్య అగ్నిమాపక శాఖ విద్యుత్ శాఖ ఆరోగ్యశాఖ మండల అభివృద్ధి శాఖ పలు శాఖల అధికారులు అధికార పార్టీ నాయకులు ముస్లిం మైనార్టీ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు






## రైతుల పొలాలకు రస్తాలు ఏర్పాటు చేయాలి

**- ఎమ్మెల్యే గిత్తా జయసూర్య**

**నందికొట్కూరు,నవంబర్ 29,ప్రభాతవార్త:**

నందికొట్కూరు నియోజకవర్గం పరిధిలోని హైవే రోడ్డు వేయడం వలన బ్రాహ్మణకొట్కూరు,, దామగట్ల, 10.బొల్లవరం, తంగడంచ, బన్నూరు, పాములపాడు వరకు పలు గ్రామాల రైతుల పొలాలకు రస్తాలు లేకుండా పోయాయని రైతులు పొలాలకు వెళ్ళేందుకు సర్వీస్ రోడ్డు మరియు అక్కడక్కడ అండర్ రోడ్లను ఏర్పాటు చేయాలని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తెలిపారు. శుక్రవారం హైవే రోడ్‌ను పరిశీలించేందుకు వచ్చిన జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, నేషనల్ హైవే పీడి పద్మజ ను రైతులతో కలిసి ఎమ్మెల్యే అధికారులను కలిసి రైతులు ఎదుర్కోంటున్న రస్తా ఇబ ్బందులను వివరించారు. దీంతో అధికారులు ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి వీలైనంత త్వరలో రైతుల సమస్యను పరిష్కారించేలా చూస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి.వీరం ప్రసాద్‌రెడ్డి, నాయకులు సర్వోత్తమరెడ్డి, లక్ష్మినారాయణ,ఖలీలుల్లాబేగ్, బాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దేశానికి రేపటి అణిముత్యాలు మీరే..!

- చదువుకున్న మాతృసంస్థకు వన్నెతీసుకురావాలి
- మరోసారి నాకు ఈఅవకాశం వస్తే మీరు కూడ నాపక్కలో ఉండి ప్రసంగించేస్థాయిలో ఉండాలి
- ఈపాఠశాలకు తమ తల్లిదండ్రులు ఎంతో ఉపయోగపడ్డారు
- మా అపర్ణ హస్తం బర్డ్స్ సంస్థకు ఎల్లప్పుడు ఉంటుంది : భూమా






**చాగలమర్రి, నవంబర్ 29, ప్రభాతవార్తః**

ఈరోజు విద్యార్థులే దేశానికి రేపటి అణిముత్యాలని చదువుకున్న విద్యాసంస్థలకు ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాల్సిన బాధ్యత మీ ఉందని ఆళ్లగడ్డ తెలుగుదేశం పార్టీ యువనాయకుడు, ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ సోదరుడు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ముత్యాలపాడు గ్రామసమీపంలో ఉన్న బర్డ్స్ ఉన్నత పాఠశాల ఆ సంస్థ అధినేత పాల్ రాజరావు, హెచ్ఎం సిందూర ఆధ్వర్యంలో పాఠశాల 34వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి యువ నాయకుడు భూమా జగత్‌విఖ్యాత్‌రెడ్డి పాల్గొని పాఠశాలలో రెండవ ఫ్లోర్‌ను ప్రారంభించారు. ఈసందర ్భంగా విఖ్యాత్‌రెడ్డి మాట్లాడుతూ పాల్ రాజరావు మన ప్రాంతంలో బర్డ్స్ సంస్థలను ప్రారంభించి ఎంతో మంది పేదల ప్రజలకు అకలితీర్చుతూ మాత శిశుమరణాలు తగ్గించేందుకు కృషిచేస్తు చాగలమర్రి మండలంలోని గ్రామాల్లో రైతులకు నెదర్లాండ్ సహాయంతో బోర్లన వేసి ఎంతో సేవ చేశారనా ్నరు. ఈసంస్థ ద్వారా మండలంలో మొట్టమొదటగా అడపడచులకు వెలుగు అనే కార్యక్రమాన్ని ఒక మంచి ఉద్దేశంతో ప్రారంభించారని ఇప్పుడు ఆ వెలుగు అనే సంస్థ ప్రభుత్వ సంస్థగా మారి రాష్ట్రవ్యాప్తంగా దిగ్విజయంగా నడుసో ్తందన్నారు. ఎంతో మంది పేద విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలల కన్నా మెరుగైన విద్యను అందించి విద్యార్థిని విద్యార్థులను ఉన్నత స్థానాలకు పంపడం జరిగిందన్నారు. విద్యలో ఎక్కడా రాజీ పడకుండా మంచి ఉపాధ్యాయులను నియమించి ఎన్ని కష్ట నష్టాలను ఎదుర్కొంటున్న కూడ వెనకడుగు వేయకుండా విద్యను అందిస్తున్నామన్నారు. ఇంకా పై తరగతులను ప్రారంబించాలనే ఉద్దేశంతో తమ సతీమణి హెచ్ఎం జీవలత పాఠశాల నిర్మించేందుకు రూ.30 లక్షలు లోను తీసుకొని పాఠశాలకు అందించడం జరిగిందని ఇక్కడ వున్న ప్రజానీకం మీద విద్యారు ్థల మీద వారికి ఎంతో ప్రేమాభిమానాలున్నాయో తెలుసుకోవచ్చన్నారు. ఈ నూతన భవనాన్ని తన చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో ఈ పాఠశాలను ప్రారంభించినప్పుడు తమ తల్లిదండ్రులైన భూమా నాగిరెడ్డి, భూమా శోభానాగిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారని అదే పాఠశాలలో వారి బిడ్డగా నేను ప్రారంభించడం మాటల్లో చెప్పలేని ఆనందంగా ఉందన్నారు. ఈకార్యక్రమానికి తమ సోదరి అఖీలప్రియ రాకపోవడంతో తాను రావాల్సి వచ్చిందన్నారు. ఇంకా వంద సంవత ్సరాలైనా ఈసంస్థ దిగ్విజయంగా కొనసాగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. బర్డ్స్ సంస్థకు భూమా కుటుంబ సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. అనంతరం పాల్‌రాజరావు కుటుంబ సభ్యులు భూమా విఖ్యాత్‌రెడ్డి పూలమాలలతో శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎంఎస్ అన్సర్ బాష, మండల కన్వీనర్ లాయర్ నరసింహా రెడ్డి, చాగలమర్రి 4వ ఎంపిటిసి ఇంచార్జీ జట్టి నాగరాజు, నాయకులు బ్రహ్మానందరెడ్డి, మౌలాలి, రమణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, రామసుబ్బా రెడ్డి, హెచ్ఎం నళిని, ఫారెస్టు అఫీసర్ మాణిక్యరాజు, ప్రైవేట్ పాఠశాలల తాలూక అధ్యక్షుడు అమీర్ బాషా, బాలకృష్ణ, భాస్కర్, ఈశ్వర్‌రెడ్డి, గఫార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తేదేపా హయాంలో నీరు చెట్టు కింద జుర్రేరులో పలు అభివృద్ధి పనులు

- గడిచిన ఐదేళ్లల్లో కంపచెట్లతో నిండిన జుర్రే వాగు
- గత వైకాపా హయాంలో చాలా వరకు ఆక్రమణకు గురైన జుర్రేరువాగు
- రూ.19.70లక్షలతో జుర్రేరులో 2.75కిలోమీటర్ల మరమ్మతు పనులు
- ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేసిన మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి

**బనగానపల్లె, నవంబర్29, ప్రభాతవార్త:**

గత తేదేపా ప్రభుత్వ హయాంలో 2014 నుండి 2019 కాలంలో జుర్రేరు వాగు అభివృద్ధికి నీరు చెట్టు కింద నిధులు వెచ్చించి జంగిల్ క్లియరెన్స్‌లో భాగంగా కంపచెట్లను తొలగించడం జరిగిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని జుర్రేరువాగు శుద్ధీకరణ పనుల భూమిపూజ కార్యక్రమానికి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ అసమర్థత వల్లనే జుర్రేరు వాగుకు ఇలాంటి దుస్థితి వచ్చిందని మంత్రి విమర్శించారు. అలాగే జుర్రేరు చాలా వరకు ఆక్రమణకు గురైందని ఆయన ఆరోపించారు. జుర్రేరులో ఎలాంటి అభివృద్ధి పనులు చేయకపోవడంతో కంపచెట్లు పెద్దఎత్తున పెరిగి నీటి ప్రవాహం నిలిచిపోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే ఇరిగేషన్‌శాఖ అనుమతులతో జుర్రేరువాగులో మరమ్మతు పనులు చేసేందుకు రూ.19.70లక్షలు నిధులతో 2.75కిలోమీటర్ల వరకు మరమ్మతు పనులు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదే విధంగా జుర్రేరు విస్తీర్ణం దాదాపుగా 50 ఎకరాలు ఉంటుందని ఆక్రమణకు గురికావడం వల్ల దాని విస్తీర్ణం చాలా వరకు తగ్గిపోవడం జరిగిందన్నారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో జుర్రేరు గట్టున కార్పెంటర్లకు పట్టాలు ఇవ్వడం జరిగిందని కాని అది కేవలం రాజకీయ లబ్ధికోసమే ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఆ ప్రాంతమంతా బఫర్‌జోన్ కావడంతో నీటి ప్రవాహం ఎక్కువగా వచ్చినప్పుడు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. గత ప్రభుత్వంలో ఎలాంటి అనుమతులు లేకుండా వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టారని ఆయన ఆరోపించారు. తద్వారా జుర్రేరు విస్తీర్ణం తగ్గిపోయిందన్నారు. ఇక్కడ నీరు నిల్వ కావడంతో కుందూ నదిలో కలుషిత నీరు కలుస్తుందని కావునా జుర్రేరు శుద్ధీకరణ పనులు వేగవంతం చేయడంతోపాటు నేలమఠం సమీపంలోని కల్వర్ట్ దగ్గర కూడా శుద్ధీకరణ పనులు కూడా చేపడతామన్నారు. ముఖ్యంగా మెడికల్ షాప్, పలు వ్యాపార సంస్థల వారు వ్యర్థాలను తీసుకువచ్చి ఇక్కడ వేయడం జరుగుతుందని దీంతో జుర్రేరు మొత్తం వ్యర్థాలతో నిండిపోయి కలుషితమవుతుందన్నారు. కావునా ప్రతిఒక్కరు గ్రామ పంచాయతీ చెత్తసేకరణ వాహనంలో వ్యర్థాలను వేయాలని ఆయన సూచించారు. మన ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుకుంటామో జుర్రేరును కూడా అలాగే చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మరో నాలుగు ఎలక్ట్రిక్ వాహనాలను గ్రామ ంపచాయతీకి ఇవ్వడం జరుగుతుందని దీన్ని ప్రజలు గమనించాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా బనగానపల్లెలో ప్లాస్టిక్ నియంత్రణకు బీసీ ఇందిరారెడ్డి అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడం జరుగుతుందన్నారు. కావునా ప్రతిఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నియంత్రించాలని బనగానపల్లె నియోజకవర్గంలో ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో అంతమొందించాలని ఆయన పిలుపునిచ్చారు. బనగానపల్లె పట్టణ ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, రాయలసీమ సలాం, బొబ్బల రామమద్దిలేట రెడ్డి, వెల్‌కమ్ అల్తాఫ్, నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, బత్తుల నారాయణరెడ్డి, పాతపాడు శంకేశ్వరరెడ్డి, బొబ్బల గోపాల్‌రెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారులు, తహసీల్దార్ నారాయణరెడ్డి, గ్రామపంచాయతీ ఈవో సతీష్ కుమార్‌రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అందువల్ల ఈ ప్రాంతంలో కార్పెంటర్లకు ఇచ్చిన పట్టాలు



## పార్టీ సభ్యత్వాన్ని మరింత ముమ్మరం చేయండి

**- టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి,**

**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 29, ప్రభాతవార్తః**



జిల్లాలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాన్ని మరింత ముమ్మరం చేయాలని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పి తిక్కారెడ్డి పేర్కొన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అదేశానుసారం జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో పార్టీ మంత్రులు, శాసన సభ్యులు, ఇంచార్జీలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. జిల్లాలో మొత్తం ఇప్పటి వరకు లక్షా ముప్పై ఐదువేల మంది పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగిందన్నారు. పార్టీ రాష్ట్ర మంత్రులు, నియోజకవర్గ ఎమ్మెల్యేలు, పార్టీ ఇంచార్జీలు, పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర, మండల, పట్టణ, నగర పార్టీ కమిటీ అనుబంధ కమిటీల నాయకులు క్లస్టర్ యూనిట్ ఇంచార్జీలు మీ పరిధిలోని పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని మరింత ముమ్మరం చేయాలని సభ్యత్వ నమోదులో జిల్లాను అగ్రస్థానంలో ఉంచేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని పార్టీ కా ్యడర్‌కు పిలుపునిచ్చారు.

## మైనార్టీలకు అండగా ఉంటా

**: ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి**

**ఆదోని,నవంబరు 29,ప్రభాతవార్త**



మైనార్టీలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. శుక్రవారం పట్టణంలోని షాహీ జామియా మస్జిద్‌లో ముస్లిం మైనార్టీలతో కలిసి ఎమ్మెల్యే పార్థసారథి ప్రత్యేక ప్రార్థన(నమాజ్) లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు తోడుగా..అండగా..నిలుస్తానన్నారు. ఏవైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని అన్నారు.

## నేడు పింఛన్ల పండుగ

**- మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి**

**నంద్యాల, నవంబర్ 29, ప్రభాతవార్తః**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం 1వ తేది ముందే నవంబర్ 30వ తేదిన పెన్షన్ లబ్దిదారులకు పెన్షన్లు పంపిణి చేస్తున ్నట్లు నంద్యాల మున్సిపల్ కమిషనర్ నిరంజననరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 1వ తేది ఆదివారం కావడంతో ముందురోజు వికలాంగులకు, వితంతువులకు, వృద్ధులకు రాష్ట్ర ప్రభుత్వం లబ్దిదారులందరికి వారి వద్దకే పింఛన్లు పంపిణి చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా నంద్యాల పట్టణంలో ఉన్నటువంటి పెన్షన్ దారులు ప్రతి నెల కాకుండా మూడు నెలల తరువాత ఒకేసారి పెన్షన్ లబ్దిదారులు తీసుకునే వెసులు బాటును ప్రభుత్వం కల్పించిందన్నారు. నేడు లబ్దిదారులు ఏవరైనా తీసుకోకపోతే సోమవారం రోజు అధికార యంత్రాంగం వారి వద్దకు వెళ్లి పెన్షన్లను అందజేసే కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు.

## పెట్నికోట అనుమానస్పద కేసును చేధించిన పోలీసులు



**కొలిమిగుండ్ల, నవంబర్29, ప్రభాతవార్త:**

కొలిమిగుండ్ల మండల పరిధిలోని పెట్నికోట గ్రామంలో ఈనెల 26వ తేదిన పామిడి రమేష్ అనే వ్యక్తి అనుమానస్పద మృతి కేసులో నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆళ్లగడ్డ డీఎస్పీ ఏ.రవికుమార్, కొలిమిగుండ్ల సీఐ ఎం.రమేష్‌బాబులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం వారు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నిందితులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు పామిడి రమేష్ సోదరి గూటం రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేసి ముద్దాయిలైన పెట్నికోట గ్రామానికి చెందిన పామిడి రమాదేవి, అనంతపురం జిల్లా పుట్లూరు గ్రామానికి చెందిన పల్లెపు వేణుగోపాల్ మరియు పెద్దపప్పురు గ్రామానికి చెందిన వడ్డె నారాయణస్వామిలను అదుపులోకి తీసుకుని విచారించినట్లు తెలిపారు. ఈ విచారణలో మృతుడి భార్య పామిడి రమాదేవి, పల్లెపు వేణుగోపాల్‌తో గల అక్రమ సంబంధం తెలియడంతో రమాదేవి, పల్లెపు వేణుగోపాల్, వడ్డె నారాయణస్వామిల సహకారంతో ఈనెల 26వ అర్థరాత్రి నిద్రిస్తున్న పామిడి రమేష్ ముఖం పై దిండుపెట్టి చంపినట్లు నిందితులు నేరం ఒప్పుకున్నట్లు వారు తెలిపారు. అలాగే నిందితుల నుండి మోటర్ సైకిల్‌ను స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా ఒకరు మృతి... ఇద్దరికి గాయాలు



**వెల్దుర్తి,నవంబర్29,ప్రభాతవార్త**

వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని బ్రహ్మగుండం రోడ్‌లో నక్కలతిప్ప వద్ద ఓర్వకల్ నుంచి వెల్దుర్తి వైపుకు నాపరాళ్ల లోడ్‌తో వస్తున్న ట్రాక్టర్ టైర్ పగిలి బోల్తాపడిన ప్రమాదంలో ఒకరు మరణించగా ఇద్దరికి గాయాలు అయిన సంఘటన శుక్రవారం చోటుచేసు కుంది. పోలీసుల వివరాల మేరకు ఓర్వకల్ నుంచి నాపరాళ్లను ట్రాక ్టర్‌లో వేసుకొని వెల్దుర్తి వైపుకు వస్తుండగా నక్కలతిప్ప వద్దకు ట్రాక ్టర్ చేరుకోగానే ట్రాక్టర్ టైరు పగిలి ట్రాక ్టర్ బోల ్తా పడింది.దీంతో ట్రాక్టర్ పైన కూర్చున్న కూలీ మల్లికార్జున కిందపడ్డాడు.రాళ్లలోడ్ అంతా కూలీ మల్లికార్జున(25)పై పడడంతో అక్కడికక్కడే మరణించాడు. డ్రైవర్, కూలీలు రామాంజనేయులు, రాధా క్రిష్ణలకు గాయాలు అయ్యాయి.అటుగా వెళ్తున్న వారి సమాచారం మేరకు 108అంబులెన్స్ పైలెట్ ఉస్మాన్ అక్కడికి చేరుకొని గాయాలైన వారిని వెల్దుర్తి సిహెచ్‌సికి అంబులెన్స్‌లో ఎక్కించుకొని ప్రథమ చికిత్స చేసి తీసుకొచ్చారు. ప్రమాద విషయం తెలుసుకున్న వెల్దుర్తి పోలీసులు అక్కడికి చేరుకొని మల్లికార్జున మృతదేహాన్ని వెల్దుర్తి సిహెచ్‌సికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.ఈ ప్రమాదంపై వెల్దుర్తి ఎస్సై అశోక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## చలి..పులి..!

**- రహదారులను కమ్మేస్తున్న పొగమంచు..**



**ఆలూరు,నవంబరు 29,ప్రభాతవార్త**

ఆలూరు నియోజకవర్గంలో చలి..పులి..పంజా విసురుతుంది. ఆలూరులో శుక్రవారం ఉదయం పొగమంచు కమ్మేసింది. ఉదయం 7గంటలైనా సాధారణ స్థితికి చేరుకోలేదు. దీంతో రహదారులు పొగమంచుతో మూసుకుపోవడంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.



## రాతనలో శరవేగంగా సిసిరోడ్డు నిర్మాణ పనులు

**తుగ్గలి,నవంబరు 29,ప్రభాతవార్త**



మండల పరిధిలోని రాతన గ్రామంలో సిసిరోడ్డు నిర్మాణ పనులు గ్రామ పంచాయతీ నిధులతో శరవేగవంతంగా కొనసాగుతున్నాయి. సిసిరోడ్డు నిర్మాణ పనులు ఆ గ్రామ సర్పంచ్ అన్వర్ భాష, వార్డు మెంబర్ బసవరాజులు చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామంలోని ఎస్వి నారాయణమ్మ కాలనీలో సిమెంటు రోడ్డు వేయడం జరుగుతుందన్నారు. వర్షాకాలం వస్తే చాలు ఆ రోడ్లన్నీ వృధాగా మారి ప్రజలు నడవడానికి చాలా ఇబ్బందులు పడేవారన్నారు. గ్రామంలో సిసిరోడ్లు నిర్మించడం వల్ల గ్రామాల రూపురేఖలు మారిపోతాయన్నారు. సిసిరోడ్డు నిర్మాణ పనులను పత్తికొండ పంచాయతీరాజ్ డిఈ ఆది శేషయ్య,పిఆర్ఏఈ వెంకటేష్ తదితరులు పరిశీలించారు. ఈ కార్య క్రమంలో పలువురు గ్రామప్రజలు పాల్గొన్నారు.

## జీనియస్ గ్లోబుల్ స్కూల్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**గోనెగండ్ల నవంబరు 29 ప్రభాతవార్త**



ప్రభుత్వ అనుమతి లేకుండా ఎమినిదవ తరగతి అడ్మిషన్లు చేసుకున్న జీనియస్ గ్లోబుల్ స్కూల్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు భరత్‌కుమార్ డిమాండ్ చేశారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ అనుమతి లేని తరగతులకు బోధన చేయడమే గాక అడ్మిషన్ల పేరుతో వేలరుపాయలు పిల్లల తల్లిదండ్రుల దగ్గర వసూళ్లు చేశారని ఆయన విమర్శించారు.ఈ విషయం పై జిల్లా విద్యాధికారి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం దారుణం అన్నారు.స్కూల్ యాజమాన్య చట్టలను తుంగలో తొక్కుతున్నారన్నారు.పెట్రోల్ బంక్‌ను ఆనుకొని ఉన్న పాఠశాలలకు విద్యాశాఖ అధికారులు ఎలా అనుమతి ని ఇచ్చారో అర్థం కావడంలేదన్నారు.గతంలో ఉన్న ఎంఈవో మాముళ్ల మత్తులో ఇలా చేశారని ఆయన ఆరోపించారు.పాఠశాల ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేఖంగా నడుస్తుందని కావున అధికారులు వెంటనే పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.డీప్యూటీ డీఈవో తనిఖీలో తప్పులు బయట పడినప్పటికి ఎందుకు పాఠశాలను సీజ్ చేయలేదో పిల్లల తల్లిదండ్రులకు చెప్పాలని ఆయన అన్నారు.పాఠశాలను సీజ్ చేయని పక్షంలో కర్నూలు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు.

## అహోబిలంలో స్వాతి సుదర్శన హోమం

**ఆళ్లగడ్డ, నవంబర్ 29, ప్రభాతవార్త:**



ఆళ్లగడ్డ మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన దిగువ అహోబిలంలో శుక్రవారం శ్రీలక్ష్మీ నరసింహస్వామి వారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్బంగా సుదర్శన హోమం చేసి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాల్ స్వామి ఆధ్వర్యంలో సుదర్శన హోమం, పూర్ణాహుతి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం లోని మూలవీరాట్ శ్రీ ప్రహ్లద వరదస్వామి, శ్రీ అమృతవల్లి అమ్మవార్లకు అభిషేకం, విశేషాలంకారం చేశారు. ఉత్సవమూర్తులు శ్రీ ప్రహ్లద వరదస్వామి శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు కూడ విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూజలు చేసి చేరి వచ్చిన భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు.

## బొమ్మిరెడ్డిపల్లి భీమలింగేశ్వరస్వామి ఆలయంలో ఘనంగా లక్షదీపోత్సవం

- సకలదేవత సహకార రుద్ర హోమం..
- శ్రీ అన్నపూర్ణ సమేత భీమలింగేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవం...
- భక్తాదులకు కార్తీక వనభోజనాలు ఏర్పాటు..



**వెల్దుర్తి,నవంబర్29,ప్రభాతవార్త**

మండల పరిధిలోని బొమ్మిరెడ్డిపల్లి శ్రీ అన్నపూర్ణ సమేత భీమలింగేశ్వరస్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పి.లక్ష్మిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో కార్తీకమాసం పురస్కరించుకొని శుక్రవారం పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ముందుగా గణపతిపూజ,స్వామివారికి రుద్రాభిషేకం,నవగ్రహాల పూజ మంటపారాధ,సకల దేవత సహకార రుద్రహోమం వేదపండితుల మంత్రోచ్ఛరణలతో అశేష భక్తులు,ఆధ్యాత్మిక వేత్తల నడుమ జరిపించారు.అనంతరం స్వామివారి కళ్యాణమహోత్సవం మేళతాళాలు,పూలపందిరితో అంగరంగ వైభవంగా చేశారు.స్వామివారికి కళ్యాణం సమయంలో అవదూత రామిరెడ్డి తాత మనుమడు పట్టువస్త్రాలు సమర్పించారు.భక్తులకు కార్తీకవనభోజనాలు ఏర్పాటుచేశారు.సాయంకాల లక్షదీపోత్సవం ఘనంగా నిర్వహించారు.జ్యోతిర్లింగాల పడిపూజ,భజన కార్యక్రమాలు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా నాయకులు యం.సుబ్బరాయుడు,ఆలయకమిటీ నిర్వాహకులు పి.లక్ష్మీరెడ్డి,పారిశ్రామికవేత్త తిరివీధి సాయిప్రసాద్,అశోక్‌రెడ్డి,ఆధ్యాత్మిక వేత్తలు రామాంజనేయులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిసి బాలికల హాస్టల్ బోరు సమస్యను పరిష్కరించిన తేదేపా నాయకులు

**వెల్దుర్తి,నవంబర్29,ప్రభాతవార్త**



బిసి బాలికల వసతిగృహానికి సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న బోరు కొంత కాలంగా పనిచేయడం లేదు.ఈ విషయం పత్తికొండ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు దృష్టికి పోయింది.ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబు సూచనల మేరకు మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్,తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డిలు శుక్రవారం దగ్గరుండి ఆ బోరు మోటరును పరిశీలించి మరమ్మత్తులు చేయించి సమస్యను పరిష్కరించారు.దీంతో బాలికల వసతిగృహ విద్యార్థులకు మంచి నీటి సమస్య తీరింది.ఇందుకు వసతిగృహ వార్డెన్ శైలజ ఎమ్మెల్యేకు,నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎస్ఐ బాలనరసింహులు

**హోళగుంద, నవంబర్29, ప్రభాతవార్త:**



సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ బాలనరసింహులు అన్నారు. ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సైబర్ నేరాలు, మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి అప్రమత్తం చేసి వారికి కరపత్రాలను స్థానిక పోలీస్‌స్టేషన్ నందు ఆవిష్కరించారు. ఈ కరపత్రాల ఆవిష్కరణ లో జిల్లా పరిషత్ హైస్కూల్, కన్నడ హైస్కూల్, తనూజ డిగ్రీ కాలేజి, సుమేరియా డిగ్రీ కాలేజి, నేతాజీ ఇంగ్లిష్ మీడియం స్కూల్ అందరు కలిసికట్టుగా తమ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. సైబర్ నేరాల పై వీడియో కాల్స్, అపరిచితుల వ్యక్తుల నుండి వచ్చే ఫోన్‌కాల్స్, యాప్ లింక్‌లు ఓపెన్ చేయకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజలు, విద్యార్థులు బ్యాంకు సంబంధించిన వివరాలు, వ్యక్తిగత వివరాలు అపరిచిత వ్యక్తులకు ఇవ్వకూడదని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 నంబర్‌కు లేదా దగ్గరలోని పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

## వక్తృత్వ పోటీల్లో ప్రతిభ చూపిన గురురాజ పాఠశాల విద్యార్థి

**నంద్యాల , 29 నవంబరు, ప్రభాతవార్త:**



భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో రాయలసీమ స్థాయిలో కడపలో జరిగిన వృక్తృత్వ పోటీల్లో నంద్యాల పట్టణం ఎన్జీఓ కాలనీలోని గురురాజ ఆంగ్లమాధ్యమ పాఠశాల విద్యార్థి ఎ.తారేకశ్వరరెడ్డి ప్రతిభ చూపి ప్రథమ బహుమతి సాధించాడు. ప్రతిభ చూపి బహుమతి సాధించిన తారకేశ్వరరెడ్డిని పాఠశాల డైరెక్టర్ పి.షేక్షావలిరెడ్డి అభినందించారు. ఈసందర్బంగా షేక్షావలిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వక్తృత్వ పోటీలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థి తారకేశ్వరరెడ్డి ప్రథమ బహుమతి సాధించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అలాగే పాటల పోటీల్లో తమ పాఠశాల విద్యార్థి ఎస్.మహమ్మద్ రఫీ తృతీయ బహుమతిని సాధించాడని, విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగాల్లో వారిని ప్రోత్సహిస్తున్నామనడానికి ఈ ఫలితాలే నిదర్శనమని, ప్రత్యేక శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందిస్తున్నామని షేక్షావలిరెడ్డి తెలిపారు.

## నిరుద్యోగులకు నైపుణ్యాలను పెంచుకోవాలి

- నైపుణ్యాధికారి ఆనంద్ రాజ్‌కుమార్

**ఆదోనిలీగల్, నవంబర్29, ప్రభాతవార్త;**




నిరుద్యోగులు నైపుణ్యాలను పెంచుకోవాలని నైపుణ్యాధికారి ఆనంద్ రాజ్‌కుమార్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం ఆదోని పట్టణంలోని న్యాక్ సెంటర్‌లో స్కిల్ డెవలప్‌మెంట్ వారి ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఇందులో 38 మంది ఇంటర్వ్యూలో పాల్గొనగా, 20 మంది ఉద్యోగాలు పొందినట్లు నైపుణ్యాధికారి తెలిపారు. ప్రతి నిరుద్యోగి జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంచి నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాక్ ఇన్‌చార్జి ఉలిగన్న, కో-ఆర్డినేటర్ రాజశేఖర్, నాన్ టెక్నికల్ ఆఫీసర్ వి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళపై సిఐ కక్షసాధింపు చర్యలు

- ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు అయినా ఎలాంటి చర్యలు లేవు
- నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సుంకన్న

**నంద్యాల, నవంబర్ 29, ప్రభాతవార్త:**



అనంతపురం జిల్లాకు చెందిన గిరిజన మహిళపై తప్పుడు కౌంటర్ కేసులు బనాయించి సిఐ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు సుంకన్న మండిపడ్డారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ గత నెలలో అనంతపురం జిల్లా కూడేరు మండలం జయపుర గ్రామంలో ఒంటరిగా నివసిస్తున్న ఎరుకలి కమ్యూనిటికి చెందిన ఎరుకలి లక్ష్మీదేవి ఆమె భర్త ఎరుకల సంజీవరాయుడుపై ఏడుగురు వాల్మీకి బోయలు కలిసి మూకుమ్మడిగా దాడిచేశారు. ఈదాడిలో పోలీసులు విచారించి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేశారు. అయితే నెలరోజులు గడుస్తున్నా బాధితురాలికి న్యాయం చేయకుండా ముద్దాయిలు, సిఐ శివరాముడు ఒకే సామాజిక వర్గానికిచెందడంతో కేసును తప్పుదోవ పట్టించేందుకు సిఐ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ కేసు విచారణలో ఇంతవరకు డిఎస్పీ ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఇలా ఉండగా బాధితురాలికి న్యాయం చేయకుండా వారు ఒకేవర్గానికి చెందడంతో గిరిజన మహిళపై స్వయాన సిఐ రంగంలోకి దిగి వారిపై కౌంటర్ తప్పుడు కేసులు బనాయించి ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ఎస్సీ ఎస్టీ కేసు నీరుగార్చడమే కాకుండా ముద్దాయిలను కాపాడుకునేందుకు సిఐ ప్రయత్నిస్తున్నాడని మహిళకు జరిగిన అన్యాయాన్ని తీవ్రంగా ఖండిస్తూ సిఐ శివరాముడుపై తగిన చర్యలు తీసుకొని వారిని వెంటనే సస్పెండ్ చేయాలని గిరిజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈకార్య క్రమంలో నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర మరియు జిల్లా నాయకులు రాయలసీమ ఇంచార్జీ మోపిరి సూర్య, కర్నూలు అధ్యక్షులు కుశలన్న, నంద్యాల జిల్లా అధ్యక్షులు సుంకన్న, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, జి లక్ష్మణ్‌లు పాల్గొన్నారు.

## నిర్ణీత సమయానికి సర్వే పూర్తిచేయాలి

**కొత్తపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త:**



గ్రామాల్లో నిర్వహిస్తున్న మైక్రోస్మాల్ మరియు మీడియా ఎంటర్‌ప్రైజెస్ సర్వేను నిర్ణిత సమయానికి త్వరగా పూర్తిచేయాలని ఎంపీడిఓ మేరి సచివాలయ సిబ్బందికి సూచించారు. ఆమె శుక్రవారం మండలంలోని దుద్యాల, కొత్తపల్లి గ్రామాల్లో జరుగుతున్న సర్వేను తనిఖీ చేశారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 12 గ్రామ పంచాయితీలకు గాను 288 హోటల్స్, కిరాణం, జనరల్ స్టోర్స్, మెడికల్, చిరేలు, బియ్యం మిల్లులు, ఫర్టిలైజర్స్ షాపు వివిధ రకాల వ్యాపారస్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్నారు. వారి పూర్తి వివరాలను ఎటువంటి తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో సచివాలయ సిబ్బంది నమోదు చేయాలని ఆమె సూచించారు. ఈసర్వేను సచివాలయ సిబ్బంది వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలన్నారు.

## జాతీయస్థాయిలో సత్తా చాటిన శ్రీ రామకృష్ణ కళాశాల విద్యార్థులు

**నంద్యాల , 29 నవంబరు, ప్రభాతవార్త:**



జాతీయస్థాయిలో జరిగిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో నంద్యాలకు చెందిన శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు అన్ని విభాగాల్లో సత్తాచాటారని కళాశాల డైరెక్టర్ జి.హేమంత్‌రెడ్డి తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలోని విశ్వేశ్వరయ్య టెక్నలాజికల్ విశ్వవిద్యాలయం, మంజునాథేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ షటిల్ బ్యాడ్మింటన్ ఫర్ ఉమెన్ టోర్నమెంట్ పేరుతో ఈనెల 26న నిర్వహించిన పోటీల్లో 3వ స్థానాన్ని సాధించారని ఆయన తెలిపారు. ఈ పోటీల్లో 100 జట్లు పాల్గొన్నాయని సెమీఫైనల్‌లో రేవా యూనివర్శిటీపై రామకృష్ణ కళాశాల విద్యార్థినిలు విజయం సాధించి 3వ స్థానంలో నిలిచారన్నారు. చక్కటి ప్రదర్శనతో విజయకేతనం ఎగురవేసిన విద్యార్థినిలను అభినందిస్తున్నానని మౌలిక సదుపాయాలు కల్పించిన యూనివర్శిటీ స్పోర్ట్స్ అథారిటీకి, రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.రామకృష్ణారెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. డా.జి.రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇంటర్ యూనివర్శిటీ బ్యాడ్మింటన్‌కు అర్హత సాధించిన విద్యార్థినిలను అభినందిస్తున్నానని మేనెలలో జరిగే ఖేల్ ఇండియా పోటీల్లో చక్కటి ప్రదర్శన చూపి విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. ఈకార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ వి.విజయకుమారి, ప్రిన్సిపాల్ కేవీబీ.సుబ్బయ్య, ఎస్టేట్ మేనేజర్ ఏఎస్.ప్రగతిరెడ్డి పాల్గొన్నారు.

## డాక్టర్ రవికృష్ణకు ప్రతిష్టాత్మక పురస్కారం

**నంద్యాల టెక్కె, 29 నవంబరు, ప్రభాతవార్త:**



జాతీయ స్థాయిలో ప్రతి ఏడాది ప్రతిష్టాత్మకంగా ప్రకటించే డాక్టర్ జ్యోతిప్రసాద్ గంగూలి స్మారక సామాజిక సేవా పురస్కారాన్ని నంద్యాలకు చెందిన డాక్టర్ జి.రవికృష్ణను ఎంపిక చేసినట్లు ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులు డా.అశోకన్, డా.అనిల్ నాయక్ ఢిల్లీలో ప్రకటించారు. ప్రతి ఏడాది నిస్వార్థ సేవలు అందించే వారికి ప్రతిష్టాత్మక పురస్కారంను అందజేయడం జరుగుతుందని . గత 25ఏళ్లుగా నిర్విరామంగా నంద్యాలలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న డాక్టర్ రవికృష్ణ సేవా కార్యక్రమాలను గుర్తించి పురస్కారానికి ఎంపిక చేసినట్లుగా తెలిపారు. ఈ పురస్కారాన్ని డిసెంబరు 27, 28 తేదీల్లో హైదరాబాదులో జరిగే 99వ ఐఎంఏ జాతీయ మహాసభల్లో అందజేయనున్నారు. డాక్టర్ రవికృష్ణకు పురస్కారం ప్రకటించడం పట్ల రాష్ట్ర ఐఎంఏ అధ్యక్ష కార్యదర్శులతో పాటు పలువురు వైద్యులు, ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## గడ్డివాము దగ్ధం

- రూ.30వేలు ఆస్తినష్టం

**హోళగుంద, నవంబర్29, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హోళగుందలోని స్థానిక ఇందిరానగర్ వద్ద గడ్డివాము దగ్ధమైనట్లు స్థానికులు తెలిపారు. శుక్రవారం బాగోడి చిన్న మారెప్పకు చెందిన గడ్డివాము అగ్నికి ఆహుతైనట్లు బాధితుడు తెలిపారు. పొలం నుండి వాము గడ్డిని తరలించిన గడ్డివాముకు ఉన్నట్లుండి అగ్ని అంటుకోవడంతో హుటాహుటినా స్థానికులు సంఘటన స్థలానికి చేరుకుని గడ్డివాము పై నీల్లు చల్లినా కూడా ప్రయోజనంలేదని గడ్డి మొత్తం కాలి బూడిదైందని బాధితుడు చిన్న మారెప్పకు వాపోయారు. ఆరు ఎకరాల గడ్డి పశువుల కోసం తీసుకువచ్చిన రెండు మూడు గంటల్లోనే ఈ విధంగా అగ్నికి ఆహుతి కావడం దాదాపు రూ.30వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపారు. సంఘటన స్థలానికి వీఆర్వో తిప్పన్న చేరుకుని బాధితుడితో వివరాలు సేకరించారు. బాధితుడికి నష్టపరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు.

## పంచాయతీ కార్మికులు లేక టీడీపీ కార్యకర్తలా

- డ్యూటీలో ఉండగా టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు ప్రచార కార్యక్రమానికి తీసుకువెల్లిన సర్పంచ్ సోదరుడు

**ఆలూరు రూరల్, నవంబర్29, ప్రభాతవార్త:** ఆలూరు పట్టణంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పంచాయతీ ఆఫీస్‌లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను సర్పంచ్ తమ్ముడు బెంగుళూరు కిషోర్ వెంట తీసుకువెలుతున్నారు. కార్మికులు విధుల నిర్వహించే సమయంలో టీడీపీ సభ్యత్వం తీసుకోవాలంటూ గల్లీ గల్లీకి తీసుకువెల్లి వారితో ప్రచారం చేయిస్తున్నారని వారు పారిశుధ్య కార్మికులా లేక టీడీపీ కార్యకర్తలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి కార్యక్రమంలో పాల్గొంటే ఉన్నతాధికారులు వారి పై చర్యలు తీసుకుంటే వారి కుటుంబాలకు ఎవరు అండ ఉంటారని ప్రజలు చర్చించుకుంటున్నారు. అభం శుభం తెలియని కార్మికులతో ఇలాంటి పార్టీ కార్యక్రమాలు నిర్వహింపజేసుకోవడం ఇదేం కొత్తకాదని ఇప్పటికైనా ఆయన తీరు మార్చుకుని కార్మికుల కడుపు కొట్టకుండా చూడాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.



## కార్తీకమాసం సందర్బంగా భీమలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు



**ఆలూరు రూరల్, నవంబర్29, ప్రభాతవార్త:** ఆలూరు పట్టణంలో కోట వీధిలో వెలసిన శ్రీ భీమలింగేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక మాసం మరియు త్రయోదశి సందర్భంగా తెల్లవారుజామున 3గంటల నుండి పంచామృతాభిషేకం, సహస్ర బిల్వార్చన, శివాఅష్టోత్తర నామావళి, మహా గణపతిపూజా మరియు అమ్మవారి కుంకుమార్చన ఆలయ కమిటీ వారు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అలాగే తెల్లవారుజాము నుండే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే భక్తులకు తీర్థప్రసాదాలతోపాటు వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మల్లికార్జునస్వామి, ఎర్రిస్వామి, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ నాయకులు

- టీడీపీ కార్యకర్త ఆటో కిషోర్ భార్య మృతి పట్ల సంతాపం తెలియజేసిన నాయకులు

**కౌతాళంరూరల్, నవంబర్29, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన కౌతాళంలో టీడీపీ యువ కార్యకర్త ఆటో కిషోర్ భార్య అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు వెంకటపతిరాజు, సాద్రి బసవరాజు, మంత్రాలయం టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య కుమారులు సురేష్‌నాయుడు పరామర్శించారు. మృత దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బాధితా కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. మృతదేహం వద్ద టీడీపీ నాయకులు డా.రాజానంద, శివ, మేకన్న, గిరి, పంపాపతి, నరసప్ప, కాకమ్ రామాంజనేయులు, కృష్ణ, గురు, అమ్ముమవలీ, గొట్టయ్య, నాగరాజు, భీమ, తాయన్న, మైబు తదితరులు నివాళులు అర్పించారు.

## ఘనంగా గౌడ సంఘం కార్తీక వనభోజన మహోత్సవం

**బనగానపల్లె, నవంబర్29, ప్రభాతవార్త:**



బనగానపల్లె పట్టణంలోని రవ్వలకొండ పై వెలసిన హట్టి మునిస్వామి దేవస్థానంలో శుక్రవారం ఈడిగ(గౌడ్) కులస్థుల కార్తీక వనభోజన మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మండలస్థాయిలో జరిగిన ఈ వనభోజన మహోత్సవ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ఈడిగ తిరుపాల్ గౌడ్, ఈడిగ వెంకటరమణ(దేవుడు), ప్రధానోపాధ్యాయులు హరినాథగౌడ్‌ల ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో ముందుగా సామూహిక గోమాత పూజా, కులదేవత రేణుకా ఎల్లమాంబ విగ్రహానికి కుంకుమార్చన, పుష్పార్చన, కులస్థుల పరిచయ కార్యక్రమం వక్తలచే ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పెద్ద సంఖ్య గౌడ కులస్థులు హాజరయ్యారు. ఈ సందర్బంగా దొంతా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బనగానపల్లె రవ్వలకొండ పై రేణుకా ఎల్లమ్మ దేవస్థాన నిర్మాణానికి తాను ఉచితంగా 26సెంట్ల స్థలాన్ని కేటాయించానన్నారు. ఈ దేవస్థానం నిర్మాణానికి గౌడ సంఘీయులు ప్రతిఒక్కరు తమ వంతు సహాయం చేయాలని ఆయన కోరారు.

## సబ్సిడీ పైపులు పంపిణీ

**కొలిమిగుండ్ల, నవంబర్29, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని రాఘురావరాజుపల్లె గ్రామానికి చెందిన అంబటి నరసింహారెడ్డి అనే రైతుకు రూ.12500 విలువ చేసే పైపులను మరియు స్పింకర్లు కనకాద్రిపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు వి.ఆర్.లక్ష్మిరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు.

## పీఆర్టీయు బనగానపల్లె మండల నూతన కార్యవర్గం ఏర్పాటు




**బనగానపల్లె, నవంబర్29, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని పీఆర్టీయు కార్యాలయం నందు శుక్రవారం కార్యవర్గ సమావేశం నిర్వహించినట్లు పీఆర్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు రామపుల్లారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు, మండల నాయకులు అందరు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్బంగా రామపుల్లారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల పై అధికమైన యాప్‌లతో ఇబ్బంది పడడం, తరగతి పనివేళ మార్పు, ఉపాధ్యాయులకు మరియు ఉద్యోగులకు త్వరలో కొత్త పీఆర్సీ ఇవ్వాల్సిందిగా కోరడమైందన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రామపుల్లారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ ప్రసాదరెడ్డి, ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బనగానపల్లె మండల అధ్యక్షులుగా డి.దస్తగిరి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.అబ్దుల్ షరీఫ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అసోసియేట్ అధ్యక్షులుగా బి.నాగేశ్వరరెడ్డి మరియు ఉపాధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, మహిళా ఉపాధ్యక్షులు లక్ష్మినారాయణమ్మ, కార్యదర్శిగా డి.సురేష్‌లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లా కౌన్సిలర్లుగా కె.ఉసేన్‌వలి, బి.రామచంద్రారెడ్డి, రఘునాథ్, మహమ్మద్ అనిఫ్, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, వెంకటశివుడులను ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు మండల నాయకులు , బత్తులూరుపాడు హెడ్‌మాస్టర్ ముకుందారెడ్డి, కైప హెడ్‌మాస్టర్ భాస్కర్‌రెడ్డి, అవుకు మండల బాధ్యులు జి.ఎం.డి.రఫి, కొలిమిగుండ్ల బాధ్యులు బాలమద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని ఆదుకున్న రామ్‌కో సిమెంట్ యాజమాన్యం

**కొలిమిగుండ్ల, నవంబర్29, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కల్వటాల గ్రామం దగ్గర ఉన్న రామ్‌కో సిమెంట్ యాజమాన్యం శుక్రవారం మృతుడి కుటుంబానికి రామ్‌కో సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం రూ.25లక్షల చెక్కును అందజేశారు. వివరాల్లోకి వెళితే ఈనెల 3వ తేదిన కడప జిల్లా మైలవరం మండలం ధన్నవాడ గ్రామానికి చెందిన కాంట్రాక్ట్ ఉద్యోగి సురేష్ ఆచారి రామ్‌కో సిమెంట్ ఫ్యాక్టరీలో డ్యూటీ చేస్తుండగా 3వ తేది తెల్లవారుజామున ప్రమాదవశాత్తూ క్రషర్‌లో పడ్డాడు. వెంటనే ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించాడు. మృతుడి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో శుక్రవారం రామ్‌కో యూనిట్ హెడ్ రెడ్డి నాగరాజు, అడ్మిన్ హెడ్ రామరాజు, సీనియర్ జనరల్ మేనేజర్ రవికుమార్‌ల చేతుల మీదుగా మృతుడి తల్లి సుబ్బలక్ష్మమ్మకు రూ.25లక్షల చెక్కును రామ్‌కో యాజమాన్యం తరుపున అందజేసినట్లు రామ్‌కో ప్రతినిధులు తెలిపారు.



# వైకుంఠం పిలుపుతో.. పెరిగిన నూతన ఉత్సాహం

- చురుకుగా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం
- ఆలూరులో టిడిపి పార్టీని అభివృద్ధి బాటలో నడిపిస్తాం
- టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్





**చిప్పగిరి, నవంబరు 29, ప్రభాతవార్త**

ఆలూరు నియోజకవర్గంలో ఆరు మండలాల్లో వైకుంఠం పిలుపుతో నూతన ఉత్సాహం రోజురోజుకు చోటు చేసుకుంటుంది. వైకుంఠం అంటే ఆలూరు..ఆలూరు అంటే మొదటిగా తెలుగుదేశం పార్టీలో గుర్తొచ్చేది వైకుంఠం..ఈ సామెతను వైకుంఠం పిలుపుమేరకు మరోసారి నూతన ఉత్సాహం నాయకులు, యువకులు, మహిళలు తదితరులు ఒక్కసారిగా కేరింతలు వేస్తూ,వైకుంఠం నివాసం ముందు రోజు టిడిపి సంబరాలు ఎందుకు నిదర్శనమని పలువురు రాజకీయ మేధావులు చర్చిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఆలూరులో పారిశ్రామికవేత్త వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరం చేశారు. దీంతో ఆలూరులో ఏ గ్రామానికి ఏ మండలానికి ఏ వీధికి వెళ్లిన వైకుంఠం జిందాబాద్..టిడిపి జిందాబాద్.. చంద్ర బాబు జిందాబాద్..నారా లోకేష్ జిందాబాద్.. అంటూ తమ్ముళ్ల సంబరాలు అంబరాన్నంటాయి. ఆలూరులో ఎమ్మెల్యే గెలుపు,ఓటములను శాసించే సత్తా వైకుంఠం కుటుంబానికి ఉంది. కీ.శే వైకుంఠం శ్రీరాములు 1982లో ఎన్టి రామారావు పార్టీ స్థాపించినప్పటి నుండి తెలుగుదేశం పార్టీని ఆలూరు నియోజకవర్గంలో అంచలంచెలుగా అభివృద్ధి చేస్తూ ఎన్టి రామారావుతో శభాష్ వైకుంఠం అనేరీతిగా మన్ననలు పొందాడు. వైకుంఠం శ్రీరాములు అప్పట్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఆలూరు నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో జడ్పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు,సర్పంచ్‌ల స్థానాలు వైకుంఠం కైవసం చేసుకుని పార్టీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. వైకుంఠం శ్రీరాములు తదనంతరం ఆలూరులో పార్టీ పలచబడి ఓటమికి కారణ మవుతూ ఎమ్మెల్యే గెలవలేక పోతూ వర్గ విభేదాలతో సతమతమవుతూ పార్టీ అధిష్టానానికి తలనొప్పిగా మారింది. దీంతో తిరిగి ఆలూరులో పూర్వవైభవం అందుకోవాలంటే వైకుంఠం కుటుంబానికి ఆలూరు ఇంచార్జ బాధ్యతలు అప్పగిస్తే తిరిగి పార్టీ రూపురేఖలు మారిపోతాయని మంత్రి నారా లోకేష్ వైకుంఠం కుటుంబానికి ఇంచార్జ పదవులు అప్పజెప్పుటకు సన్నాహాలకు సిద్ధమైనట్లు కొద్దిరోజులలో ఆలూరు ఇంచార్జగా వైకుంఠం జ్యోతి పేరు ఖరారు అవుతుందని విజయవాడ నుండి ఆలూరు వరకు టిడిపి శ్రేణుల్లో వినికిడి. దీంతో వైకుంఠం జ్యోతి,శివప్రసాద్ దంపతులు సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరం కావడంతో పార్టీలో మూలనబడ్డ నాయకులు ముందుకొచ్చి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఉత్సాహంతో శ్రీకారం చుట్టారు. ప్రభాతవార్త వైకుంఠం జ్యోతి,శివప్రసాద్‌లను పార్టీ కార్యక్రమాలపై మాట్లాడగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఆలూరులో టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరం చేసినట్లు తెలిపారు. అన్ని మండలాల్లో తెలుగుదేశం పార్టీని అభివృద్ధి బాటలో నడిపిస్తామని వైకుంఠం పేర్కొన్నారు. వైకుంఠం రాకతో ఆలూరు రూపురేఖలు మారుస్తారని పలువురు రాజకీయ మేధావులు,జిల్లాస్థాయి ప్రజాప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ముమ్మరంగా టిడిపి సభ్యత్వం



**వెలుగోడు, నవంబర్ 29, ప్రభాతవార్తః** వెలుగోడు పట్టణం నందు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి అదేశాల మేరకు సిపి నగర్ నందు టిడిపి సభ్యత నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు తెలుగుదేశం నాయకులు, టౌన్ ప్రసిడెంట్ ఖలీల్ ఖాన్‌లు తెలిపారు. ఈసందర్భంగా పట్టణంలో పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం ముమ్మరంగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పట్టణంలో ఇప్పటి వరకు 2100 సభ్యత్వాలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ డా.జాకీర్ వుశేన్, టిడిపి సోషల్ మీడియా నాయకులు వుశేన్ సాహేబ్, ఐ టిడిపి సభ్యులు ముజీబ్, మనోహర్, మస్తాన్, పీర్ బాష తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన టిడిపి నాయకులు



**మంత్రాలయం, నవంబర్ 29, ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన మంత్రాలయంలో నిర్మిస్తున్న సిసిరోడ్డు నిర్మాణ పనులను టిడిపి సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వరదరాజుల ఆధ్వర్యంలో శుక్రవారం పరిశీలించారు. మంత్రాలయంలో సుమారు రూ.80 లక్షలతో నూతన సిసిరోడ్లు వేస్తున్నారు .ప్రస్తుతం సిసిరోడ్డు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన కేవల ం ఐదునెలల కాలం వ్యవధిలో వేగంగా సిసిరోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మంత్రాలయం టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించారన్నారు. కావున త్వరితగతి సిసిరోడ్లు నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. సిసిరోడ్ల నిర్మాణంలో తప్పకుండా నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఏఈ మల్లయ్య, ఎంపిటిసి నక్కి వెంకటేష్, ఎస్ఎంసి ఛైర్మెన్ మద్రి నరసింహులు, మేకల నరసింహులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పి కోటకొండలో అనుమానితపు డెంగ్యూ కేసు నమోదు



**దేవనకొండ, నవంబరు 29, ప్రభాతవార్త**

మండల పరిధిలోని పి కోటకొండ గ్రామంలో 50సం॥ల రాములమ్మకు డెంగ్యూ అనుమానితపు కేసుగా గుర్తించినట్లు సబ్‌యూనిట్ అధికారి సాయిబాబా శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రాములమ్మ ఇంటి పరిసర ప్రాంతాలను దోమల మందుతో పిచికారి చేయడంతో పాటు డోర్ టు డోర్ లార్వా సర్వే కూడా చేయడం జరిగిందన్నారు. తమ చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి బయట ఇంటి లోపల నీటినిల్వలపైన మూతలు కచ్చితంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి శుక్రవారం రోజు నీటి నిల్వ ఉంచిన పాత్రలను, గచ్చులను, డ్రములను శుభ్రం చేసి ఆరబెట్టి తర్వాత నీరు నింపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సుంకన్న, సూపర్‌వైజర్ రంగస్వామి, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## వాల్మీకుల సంక్షేమానికి కృషి చేస్తా..!

- రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ



**దేవనకొండ, నవంబరు 29, ప్రభాతవార్త**

వాల్మీకుల సంక్షేమానికి కృషి చేస్తానని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ అన్నారు. శుక్రవారం విజయవాడలోని బిసి భవన్ కార్యాలయం నందు అధికారికంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్‌గా కప్పట్రాళ్ల బొజ్జమ్మ ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు చేపట్టారు. అదేవిధంగా విజయవాడలో టిడిపి కేంద్ర కార్యాలయంలో టీ.డి జనార్థన్ స్వామిని మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే విజయవాడ డిజిపి పోలీస్ కేంద్ర కార్యాలయంలో ఐజి ఆకె రవికృష్ణని రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ మాజీ ఎంపిపి రామచంద్రనాయుడు, కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**పత్తికొండ, నవంబరు 29, ప్రభాతవార్త**

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్‌యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని శ్రీరాములనగర్ నందు పెద్దసుంకన్న అనే 79ఏళ్ల వ్యక్తికి అనుమానిత డెంగ్యూ నమోదు కావడంతో కాలనీ నందు ఆరోగ్య సిబ్బంది మెడికల్ క్యాంపు నిర్వహించి జ్వరం ఉన్న వారికి రక్తపరీక్షలు చేసి చికిత్స చేశారు. అలాగే దోమల మందు పిచికారి చేయడం జరిగింది. ఇంటింటికి ఫీవర్, లార్వా సర్వే నిర్వహించి లార్వా ఉన్న కంటైనర్లను తొలగించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దోమల వలన వచ్చే మలేరియా, డెంగ్యూ వ్యాధులు రాకుండ, దోమలు కుట్టకుండ ఉండాలంటే వారానికి ఒకసారి నీరునిల్వ ఉంచుకున్న డ్రమ్ములు, తొట్టెలను శుభ్రపరచి నీరు నింపుకోవాలన్నారు. జ్వరం వచ్చిన వెంటనే చికిత్స తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు రవికుమార్, ఆరోగ్య కార్యకర్త చాముండేశ్వరి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మద్రిస్వామి, సిబ్బంది, ఆశా కార్యకర్తలు యర్రలక్ష్మి, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 29 మంది ఎంపిక




**నందికొట్కూరు, నవంబర్ 29, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడు కంపెనీలు నిర్వహించిన జాబ్ మేళాలో 29 మంది ఎంపిక అయినట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఆర్. సునీత తెలిపారు. శుక్రవారం జరిగిన ఎంపికలో జిల్లా ఉద్యోగ నియామక అధికారి కె.సుబ్బన్న, స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్ సి.వెంకటరమణ యువతి యువకులకు సలహాలు సూచనలు చేశారు. జాబ్‌మేళాలో మొత్తం 42 మంది హాజరు కాగా 29 మంది ఉద్యోగ అర్హత సాధించినట్లుగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ఎస్‌డిసి సీడప్ ఎంప్లాయిమెంట్ మరియు కాలేజి సిబ్బంది పాల్గొన్నారు.

## జిలా విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులుగా దరఖాస్తులు చేసుకోండి

**నంద్యాల హాస్పటల్, నవంబర్ 29, ప్రభాతవార్త:** జిల్లా విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ నందు అనధికార సభ్యులను నియమించుటకు జిల్లా కలెక్టర్ వారు షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన నాయకుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడమైనదని జిల్లా యస్‌సి సంక్షేమశాఖ సాధికారిత అధికారి ఓ ప్రకటనలో తెలిపారు. విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ నందు సభ్యులుగా దరఖాస్తు చేసుకునే వారు సమాజసేవ పేరు ప్రఖ్యాతలు గడించిన వారై ఉండాలని మరియు షషెడ్యూల్ కులముల వారికి షెడ్యూల్ తెగలకు చెందిన వారికి సేవా దృక్పథంతో పని చేసి ఉండాలని తెలిపారు. జిలా స్థాయి, రాష్ట్రస్థాయి, దేశస్థాయి లలో అవార్డులు పొందిన వారికి, ప్రభుత్వం చే గుర్తింపు పొందిన వారికి ఎంపిక ప్రక్రియ నందు ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. వచ్చిన దరఖాస్తులను కమిటీ పరిశీలించిన పిదప అయిదు మందిని మాత్రమే తీసుకొనబడునని పేర్కొన్నారు. ఈ కమిటీ పదవి కాలం రెండు సంవత్సరాలు మాత్రమేనని, రెండు పర్యాయములు కమిటీ సభ్యులుగా పని చేసిన వారు మరల దరఖాస్తు చేసుకొనుటకు అనర్హులని తెలిపారు. అలాగే షద్యూల్ కులములు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారు కాకుండా ఇతర కులములకు చెందిన వారిని కూడా ముగ్గురిని నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ ద్వారా షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగల వారి కొరకు మరియు బలహీన వర్గాల కొరకు సేవలు అంధిస్తున్న వారిని కూడా కమిటీ సభ్యులుగా తీసుకొనబడుతుందని కావున అర్హతలు కలిగిన దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ 07.12.2024 అని, దరఖాస్తులు నంద్యాల పట్టణంలో గల జిల్లా యస్‌సి సంక్షేమ మరియు సాధికారిత అధికారిత అధికారి వారి కార్యాలయం, బసవతారక నగర్, పొన్నపురం కాలనీ నందు సమర్పించాలని వారు తెలిపారు.

## నిర్మలమైన భక్తిని అలవర్చుకోవాలి



**ప్యాపిలి నవంబరు29(ప్రభాతవార్త):** నిర్మలమైన భక్తితోనే ముక్తి సాధ్యమని, నిర్మలమైన భక్తిని అలవర్చుకోవాలంటే సత్పురుషుల సాంగత్యం అవసరమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వహకులు డాక్టరు మల్లు వెంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆద్వర్యంలో ప్యాపిలిలోని శ్రీ అన్నపూర్ణ సమేత శ్రీఈశ్వరస్వామి దేవస్థానంలో నాలుగురోజుల పాటు నిర్వహించిన ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం ముగింపు సందర్భంగా పురవీధులలో అత్యంత కోళాహలంగా శోభయాత్రను నిర్వహించారు. మూడు రోజుల పాటు శ్రీమద్రామాయణ, మహభారతం, భగవద్గీతలపై రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత డాక్టరు తోగట సురేష్‌బాబు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో టిటిడి ధర్మపచార మండలి సభ్యులు డాక్టరు దేవిదయానందసింగ్, ఆలయకమిటి నిర్వహకులు కంచి నరేష్, రాంప్రతాప్, సరస్వతి విద్యాపీఠం కోశాధికారి ఎం.రామాంజనేయులు, వాల్మీకి సంఘం నాయకులు బంగి నాగరాజు, శరశ్చంద్రనాథ్‌సింగ్, రవీంద్రనాథ్‌సింగ్, వి.అశోక్‌కుమార్, కె.లక్ష్మిరంగయ్య, శిశు మందిర్ ప్రధానాచార్యులు డి.రామాంజనేయులు, సహ ప్రధానాచార్యులు ఎం.వాసు, ఆచార్యులు శ్రీనివాసులు, రమణయ్య, పార్వతి, సరిత, చెక్కభజన, కోలాటం భజన గురువు డిటి.నాగేంద్ర, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ సర్వే ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి- డిప్యూటీ సిఈఓ



**జూపాడుబంగ్లా, నవంబర్ 29, ప్రభాతవార్త**

ఎంఎస్ఎంఈ సర్వే ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని డిప్యూటీ సిఈఓ సుబ్బారెడ్డి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన జూపాడుబంగ్లాలో నిర్వహిస్తున్న ఎంఎస్ఎంఈ సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వం ఎంఎస్ఎంఈ సర్వే నిర్వహించాలని ఆదేశించిదన్నారు. దీని ఉద్దేశ్యం పారిశ్రామిక, వ్యాపార వర్తక వాణిజ్య సంబందించిన ఏ యూనిట్ ఎక్కడుందని అనే సమాచారం సేకరించి ఎమ్మెస్ఎంఈ సర్వే కోసం ఇచ్చిన యాప్‌లో నమోదు చేయాలన్నారు. జనవరి లోపు ఈ సర్వే పూర్తి చేయాలన్నారు. ఇది ప్రభుత్వ ప్రాదాన్యత కార్యక్రమన్నారు. ఈ సర్వేలో సేకరించవలసిన సమాచారం ముందుగా వర్తక వాణిజ్య వ్యాపార, పారిశ్రామిక సంస్థలకు ముందుగా తెలియజేయాలన్నారు. దీంతో వారు అందుకు సమాచారంతో సిద్దంగా ఉన్నపుడు సర్వే త్వరగా పూర్తవుతుందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ ప్రోత్సాహకాలుగాని ఇతరత్ర ప్రయోజనాలు వారికి అందించేందుకు గాని, ఎంఎస్ఎంఈను విస్తృత పరిచేందుకు, అభివృద్ధికి ఈ సమాచారం తోడ్పడుతుందన్నారు. తద్వారా ఎంఎస్ఎంఈ కింద అనేక యూనిట్ల స్థాపించటకు, ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి శ్రీధర్‌రెడ్డి, ఎంపిడిఓ గోపికృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 2025 నుండి ఇక్కడే ఎరువులు, విత్తనాల పరీక్షలు -జేడిఎ



**కోవెలకుంట్ల, నవంబరు 29, ప్రభాతవార్త**

కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్‌లో కోవెలకుంట్లలోని ఇంటిగ్రెటెడ్ అగ్రి ల్యాబ్‌లోనే వచ్చే ఏడాది నుండి అన్ని పరీక్షలు నిర్వహిస్తామని జిల్లా వ్యవసాయ అదికారి(జేడిఎ మురళీకృష్ణ చెప్పారు. శుక్రవారముకోవెలకుంట్ల పట్టణంలోని నారారాజశేఖరరెడ్డి పొలవల వరి పంట కోత ప్రయోగము ఎఓ నిరంజన్ నేతృత్వంలో చేపట్టారు. ఇందులో జేడిఎ మురళీకృష్ణ పాల్గొన్నారు. అ పొలంలో సరాసరి 32 బస్తాలు దిగుబడి రావడము గమనించారు. అనంతరమొ వారు వ్యవసాయ మార్కెట్ యాడు నందు గల ఇంటిగ్రెటడ్ అగ్రి ల్యీబ్‌ను పరిశించారుఈసందర్భముగా జేడిఎ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఇక్కడి పరీక్షలు ఏవైన చేయాలంటే అనంతపురముకు పంపేవారమని చెప్పారు. జ అయితే 2025 సంవత్సరము నుండి కోవెలకుంట్ల ల్యాబ్‌లోనే ఎరువులు, విత్తనాలకు సంబందించిన అన్ని పరిక్షలు ఇక్కడే చేయడము జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ సుదాకరు వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలకు చదువుతో పాటు ఆత్మరక్షణ ముఖ్యం



**కర్నూలు విద్య, నవంబర్ 29, ప్రభాతవార్తః**

విద్యార్థినిలకు నిత్యజీవితంలో చదువుతో పాటు ఆత్మరక్షణ ఎంతో ముఖ్యమని వన్ టౌన్ సిఐ రామానాయుడు అన్నారు. నగరంలోని పాతబస్తీ నారాయణ పాఠశాలలో శుక్రవారం స్కూల్ ఏజిఎం రామాంజనేయులు అదేశాల మేరకు బాలికల ఆత్మరక్షణకు సంబంధించి సైబర్ క్రైం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరయైన సిఐ రామానాయుడు మాట్లాడుతూ విద్యార్థినిలకు చదువుతో పాటు ఆత్మరక్షణ ముఖ్యమని అందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనుమానస్పందంగా వున్న వ్యక్తులతో మాట్లాడడం మంచిది కాదని, మొబైల్‌లో వచ్చే అసభ్యకర దృశ్యాలు మోసపూరిత ప్రకటనలకు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ మహిళా పోలీస్‌లు, ప్రిన్సిపాల్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు.

## జియో ట్యాగ్‌పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



**చాగలమ ర్రి, నవంబర్ 29, ప్రభాతవార్తః**

హౌస్ హోల్డ్ జియోట్యాగ్ ఎన్‌పిసిఐ సర్వేల్లో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపీడిఓ రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని ముత్యాలపాడు 1, 2 సచివాలయాలను అకస్మికంగా తనిఖీ చేసి అక్కడ రికార్డులను పరిశీలించారు. అనంతరం సచివాలయ సిబ్బందికి జియో ట్యాగ్‌పై సలహాలు సూచనలు తెలిపారు. హౌస్‌హోల్డ్ జియోట్యాగ్ ఎన్‌పిసిఐ సర్వేల్లో పురోగతి సాధించాలన్నారు. ఈనెల 30న పింఛన్‌పంపిణి ఉదయం 6 గంటలకు ప్రారంభించి అదేరోజు వందశాతం పూర్తి అయ్యేలా కృషిచేయాలని సిబ్బందిని ఎంపీడిఓ అదేశించారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాతకోటలో నిలిచిపోయిన డంపింగ్ యార్డు నిర్మించండి

- దుర్వాసను భరించలేకపోతున్నామనీ కాలనీవాసులు
- పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి - సిపిఎం



**పగిడ్యాల, నవంబరు 29, ప్రభాతవార్త :**

పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో నిలిచిపోయిన డంపింగ్ యార్డును నిర్మించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలనీ సిపిఎం మండల కన్వీనర్ పి.పక్కీర్‌సాహెబ్ , నాయకులు బాబు అన్నారు. శుక్రవారం గ్రామంలో నిలిచిపోయిన డంపింగ్ యార్డును సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాటాడుతూ గత టిడిపి హాయాంలో తడి,పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డులో సేంద్రియ ఎరువులు ఉపయోగించుకునేందుకుగాను డంపింగ్ యార్డు నిర్మాణం కోసం రూ. 10లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కాంట్రాక్టర్ పనులు పూర్తిచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడనీ ఆయన పై చర్యలు తీసుకోవాలనీ డిమండ్ చేశారు. డంపింగ్ యార్డు లేకపోవడంతో గ్రామంలో ఎక్కడపడితే అక్కడ విచ్చల విడిగా కుప్పలు తెప్పలుగా చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుందనీ భరించలేక ప్రజలు సమీపంలో ఉన్న మోక్షేవ్వర మందిరం స్కూల్ విద్యార్థులు అనారోగ్యంతో వివిధరోగాల భారిన పడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి దుర్వాస నుండి కాపాడాలన్నారు. పారిశుద్ధ్యపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శి సచివాలయ సిబ్బందిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. లేనిపక్ష్యంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామనీ హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సుంకన్న, శివకుమార్ జిలాని, లక్ష్మిదేవి, మాసూంబి, వెంకటలక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల స్థలాన్ని ప్రైవేట్ షాపులకు ఇవ్వడాన్ని వ్యతిరేకిస్తున్నాం

**కర్నూలు విద్య, నవంబర్ 29, ప్రభాతవార్తః**

కర్నూలు మెడికల్ కళాశాల స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించాలన్న మున్సిపల్ కార్పొరేషన ప్రతిపాదనను వ్యతిరేకించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగన్న, అబ్దుల్లాలు తెలిపారు. గతంలోనే రోడ్డు వెడల్పుకోసం చాల స్థలాన్ని మెడికల్ కళాశాల స్థలం కేటాయించిందన్నారు. ఇప్పుడు రోడ్డ వెడల్పులో భాగంగా ట్రాఫిక్ రద్దీ అవుతుందని మెడికల్ కళాశాల స్థలాన్ని కేటాయించాలని అనడం సమంజసం కాదన్నారు. వైద్య విద్యార్థులకు విద్య కోసం మెరుగైన వసతులు అందించాల్సిన ప్రభుత్వ వైద్య విద్యార్థుల మెడికల్ కళాశాల స్థలాన్ని ఇవ్వాలని చెప్పడం సరికాదన్నారు. స్థలాన్ని కేటాయించాలనే ఆలోచన విరమించకపోతే మెడికల్ స్థలాన్ని కేటాయించాలని ఒత్తిడిచేస్తే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల విద్యార్థులు జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని అధికారులను హెచ్చరించారు.

## డిసెంబర్ 1న ఎస్టీయు జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం

**కర్నూలు విద్య, నవంబర్ 29, ప్రభాతవార్తః** డిసెంబర్ 1న ఎస్టీయు జిల్లా వార్షిక సమావేశం జయప్రదం చేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ గోకారి, టికే జనార్థలు తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసిహారెడ్డి, ఎస్టీయు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్ సాయి శ్రీనివాస్, మల్లు రఘునాధరెడ్డి, ఆర్థిక కార్యదర్శి కోటేశ్వర్‌రావు ఉపాధ్యాయ వాణి సంపాదకులు జి నాగేశ్వర్‌రావు, రాష్ట్ర పూర్వపు ప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్నలు హాజరవుతారన్నారు. సమవేశంలో సంఘ నిర్మాణం, పిఆర్సీ, డిఏ బకాయిలు, సరెండర్ లివుల బకాయిలు, జడ్పీపిఎస్, ఏపీజిఎల్ఐలు మధ్యంతర భృతి తదితర సమస్యలపై చర్చ జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ఎస్టీయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్లు అన్ని మండల, పురపాలక, నగర పాలక అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వివిధ కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరయి సమావేశాన్ని జయప్రదం చేయాలన్నారు.

## రోడ్డుకు తాత్కాలిక మరమత్తులు..



**తుగ్గలి, నవంబరు 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామ పంచాయతీలోని లింగనేనిదొడ్డి గ్రామం నుండి సుమారు 3కి.మీల మేర గద్దవాలిన గౌతమ మహాముని కొండ క్షేత్రంలో వెలసిన సద్గురు శ్రీశ్రీశ్రీ నంద్యాల పకీరప్ప తాతయ్య స్వామి గురుకుల పీఠం వరకు పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ ఆదేశాల మేరకు ఆ గ్రామ పంచాయతీ సర్పంచ్ చౌడప్ప, సర్పంచ్ గౌరవ సలహాదారుడు సలింద్రప్రతాప్ యాదవ్‌ల ఆధ్వర్యంలో ట్రాక్టర్లతో గ్రావెల్‌ను తరలించి రోడ్డు మరమత్తు పనులను చేయించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌరవ సలహాదారుడు ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ డిసెంబరు మాసం 2వ వారంలో గద్దవాలిన గౌతమ మహాముని కొండ క్షేత్రంలో వెలసిన శ్రీశ్రీ తిమ్మగురుడు స్వాముల వారి ఆరాధన మహోత్సవ కార్యక్రమాన్ని డిసెంబరు 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేయడంతో ఆ కార్యక్రమానికి విచ్చేయు భక్తులకు మార్గమధ్యలో ఎలాంటి అసౌకర్యం కలగకుండ ఉండేందుకు, భక్తుల సౌకర్యార్థం దాదాపు 3కి.మీ మేర గ్రావెల్ రోడ్డు మరమత్తులను చేయించడం జరిగిందని తెలిపారు. ఉప సర్పంచ్ కౌలుట్లమ్మ, మాజీ సర్పంచ్ చిన్న పులికొండ, వడ్డే సుంకన్న, విద్యాకమిటీ చైర్మన్ వెంకటేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రామారావు, వడ్డే వెంకటేష్, వీరేంద్ర, రంగ నాయకులుతో పాటు మరింతమంది గ్రామపెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చండీయాగంలో పాల్గొన్న అయ్యప్ప, శివస్వాములు



**పత్తికొండ, నవంబరు 29, ప్రభాతవార్త :**

పట్టణంలోని వాసవి కళ్యాణ మండపం సమీపంలో వేద పండితులు చండీయాగం నిర్వహించారు. శ్రీకాంత్ స్వామి ఆద్వర్యంలో అయ్యప్ప స్వాములు, శివస్వాములు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఆకుపూజ, కుంకు మార్చన, మహామంగళారతి తదితర విశేష పూజలు చేశారు. వేదపండితులు ఎంతో భక్తిశ్రద్ధలతో యాగం నిర్వహించారు. మహాఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యాగం విజయవంతంగా నిర్వహించారు.

# కిశోర వికాసం పై అవగాహన అవసరం : జేసీ.డాక్టర్ నవ్య




**కర్నూలు, నవంబర్ 29, ప్రభాతవార్త :** మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు జిల్లా స్థాయిలో కిషోర్ వికాసం పై శిక్షణ కార్యక్రమమును స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ సాధికారిక అధికారి పి వెంకట లక్ష్మమ్మ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య గారు హాజరవడం జరిగింది ముందుగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించడం జరిగినదిఈ సందర్భంగా శిక్షకులకు కిశోర వికాసం పై అవగాహన కలిగిస్తూ ముఖ్యంగా అడల్సన్స్ ఏజ్ లో వచ్చే హెల్త్ మరియు న్యూట్రిషన్ మెన్సు రేషన్ మొదలైన అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది అదేవిధంగా ఈ శిక్షణ కార్యక్రమం అనేది గ్రామస్థాయిలో వెళ్లాలంటే ఈ శిక్షకులు గ్రామ మరియు మండల స్థాయిలో ఎదుర్కొంటున్న కిషోర్ బాలికలు ఎదుర్కొంటున్న బాల్య వివాహాలు మరియు బాలికలపై లైంగిక దాడులు మరియు వేధింపులు మొదలైన వాటిపై అవగాహన కల్పించినప్పుడే ఈ శిక్షణ కార్యక్రమం కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యం అనేది నెరవేరుతుందని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది అదేవిధంగా మండల స్థాయిలో గాని గ్రామస్థాయిలో ఉన్నటువంటి కమిటీలను బలోపేతం చేయడానికి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహించాలని తెలియచేయడం జరిగినది. మరియు బాల బాలికలకు సంబంధించిన అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్ పోస్టర్ను ఇనాగ్రేషన్ చేయడం జరిగినది అనంతరము బాల్య వివాహ విముక్తి పై ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. అనంతరం జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయిలో శిక్షణ పొందిన స్టేట్ రిసోర్స్ సభ్యులు పౌష్టికాహారము ఆరోగ్యము పరిశుభ్రత రుతు శ్రావము మరియు బాల్య వివాహాలు బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులు వేధింపులు మొదలైన అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగినది ఈ శిక్షణకు జిల్లాలో ఉన్నటువంటి ప్రభుత్వ శాఖల అయినటువంటి డిఆర్డిఏ ఐసిడిఎస్ మున్సిపాలిటీ ఎడ్యుకేషన్ హెల్త్ అండ్ ఆర్కే ఎస్కే మరియు ఎన్జీవో ప్రతినిధులు మరియు జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్పర్సన్ మరియు సభ్యులు మరియు మెప్మా తదితర శాఖలకు సంబంధించిన దాదాపు 200 మంది పైగా శిక్షకులు ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగినది

# ఇస్తేమా పనుల పర్యవేక్షణ పై రాష్ట్రమంత్రి ఎన్.ఎండి.ఫారుక్

**: ఆహ్వానం పలికిన ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా పెద్ద మద్రాసా కమిటీ అధ్యక్షులు ఎం ఏ రషీద్**

**: మైనార్టీల సంక్షేమం కోసం పాటుపడుతా రాష్ట్ర మైనార్టీ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**





**ఆత్మకూరు నవంబర్ 28 ప్రభాతవార్త :** శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు మున్సిపాలిటీలో 2025 జనవరి 7, 8, 9, తేదీలలో రాయలసీమ ప్రాంతంలోని అన్నమయ్య,కడప, కర్నూలు, నంద్యాల, ఉమ్మడి జిల్లాల పరిధిలో ఇస్తేమా పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి ఈ పనులను పర్యవేక్షణ చేసేందుకు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్, ఎండి, ఫరూక్,శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, నంద్యాల ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణ, లను ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా పెద్ద మదరాసా కమిటీ అధ్యక్షులు ఎం ఏ రషీద్..ముఖ్య అతిథులను పూల పుష్పం శాలువాలతో ఘనంగా సత్కరించి గౌరవప్రదంగా ఆహ్వానం పలికారు ముందుగా ఆత్మకూరు మైనార్టీ మత పెద్దలతో కలసి మద్రాసాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు అనంతరం ఇస్తేమా పనులను జిల్లా అధికారులతో కలిసి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు ఆత్మకూరు మున్సిపాలిటీలో జరిగే ఇస్తామ పనులను పర్యవేక్షణ చూసేందుకు వచ్చిన రాష్ట్ర మంత్రివర్యులకు నియోజకవర్గం ఎమ్మెల్యేకు జిల్లా అధికారులకు మండలాధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు మున్సిపల్ చైర్మన్ తెలియజేశారు

## విద్యార్థులు ఒక ధ్యేయంతో చదవాలి -డి.ఇ.ఓ



**నందికొట్కూరు, నవంబర్ 29,ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి తన భవిసత్తును దృష్టిలో పెట్టుకొని ఒక ధ్యేయంతో చదవాలని నంద్యాల జిల్లా విద్యాధికారి పి.జనార్ధన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని అల్లూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను డిఇఓ అకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల ప్రార్థన సమయంలో ఆయన పాల్గొని మాట్లాడుతు విద్యార్థులు తప్పని సరిగా పాఠశాలకు హాజరుకావాలని, ఒక ఆశయంతో క్రమశిక్షణ పాటిస్తూ చదివితే మీరు అనుకున్న స్థాయికి చేరే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లలు పాఠశాలకు హాజరు అయ్యేలా చూడాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో మెనుప్రకారం పాటించి నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అంధించాలని, పేరెంట్స్ కమిటీ సమావేశానికి అందరి తల్లిదండ్రులు హాజరు అయి తమ అమూల్యమైన సలహాలు ఇచ్చి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులపై.. విచారణ



**కొత్తపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్తః** శ్రీశైల జలాశయం నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులు ఇంతవరకు ఇంకా నష్టపరిహారం అందని భూ నిర్వాసితులు రైతుల భూమి వివరాలపై హంద్రినీవా సృజల స్రవంతి కర్నూలు జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టరు అజయ్‌కుమార్ శుక్రవారం తహాశీల్దార్ ఉమారాణితో కలిసి మండలంలోని కొక్కెరంచ గ్రామంలో విచారణ చేపట్టారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ మండలంలో 1978 సంవత్సరంలో శ్రీశైల జలాశయం నిర్మాణంలో భూములు కోల్పోయి పరిహారం అందని రైతుల వివరాలు సేకరించామన్నారు. లోక్ అదాలత్‌లో వారికి ఎందుకు పరిహారం అందలేదన్న విషయంపై విచారణ చేయాలన్న ఉన్నతాధికారులతో అదేశంతో విచారణ చేపట్టామన్నారు. మండలంలో 150 మంది రైతులకు భూములు కోల్పోయిన పరిహారం అందలేదన్నారు. అందులో కొక్కెరంచ గ్రామంలో 10 మంది రైతులు ఉన్నారన్నారు. వారి భూమి వివరాలపై విచారణ చేపట్టామన్నారు. ఆ భూములకు సంబంధించిన పూర్తి వివరాలు చూపిస్తే ప్రభుత్వం నుంచి వచ్చే పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. వాటి పూర్తి వివరాలు సమర్పిస్తే ప్రభుత్వం నుంచి వచ్చే పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ఇంత వరకు ఎందు పరిహారం తీసుకోలేదన్న విషయాలపై ఆరాతీశామన్నారు. పరిహారం తీసుకొని రైతుల కటుంబ సభ్యులు పూర్తి వివరాలతో అధికారులను సంప్రదిస్తే ప్రభుత్వం నుంచి వచ్చే నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈవిచారణ కార్యక్రమంలో రెవిన్యూశాఖ అధికారులు పాల్గొన్నారు.

## సత్యనారాయణ స్వామి సన్నిధిలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



**కర్నూలు అర్బన్, నవంబర్ 29, ప్రభాతవార్తః** కార్తీకమాసంలో భాగంగా కర్నూలు టౌన్ గాయత్రి ఎస్టేట్ నందు గల సత్యనారాయణస్వామి ఆలయంలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా స్వామివారికి అభిషేకం, కుంకుమార్చన చేయించారు. ఈకార్యక్రమంలో వాణిజ్యవిభాగం అధ్యక్షులు బ్రహ్మణపల్లె నాగిరెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## డైట్ విభాగంలో పేషెంట్లకు,వైద్యులకు నాణ్యమైన భోజనం అందించాలి



**కర్నూలు హాస్పిటల్, నవంబర్ 29, ప్రభాతవార్తః** డైట్ విభాగంలో పెషెంట్లకు మరియు వైద్యులకు నాణ్యమైన భోజనం అందించాలని డైట్ సిబ్బందికి ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వర్లు అదేశించారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు గ్రాండ్ రౌండ్స్‌లో భాగంగా శుక్రవారం పలువిభాగాలైన ఏఎంసి, ఎస్ఐసియు, ఆర్ఐసియు గైనిక్, పీడియాట్రిక్, ఫార్మసీ, డిసెన్సరీ, డైట్, 99 ఓపీ తదితర విభాగాలకు రౌండ్స్ నిర్వహించినట్లు తెలిపారు. డైట్ విభాగంలో డాక్టర్స్ రిజిష్టర్‌ను పరిశీలించారు. అనంతరం ఏ డాక్టర్స్ వస్తున్నారో వారి వివరాలు తెలుసుకున్నారు. రిజిష్టర్‌లో ఆహారం తీసుకున్న వైద్యులందరిని తనిఖీచేసి వారి యొక్క సంతకాలు తీసుకోవాలన్నారు. అసుపత్రిలో అన్ని విభాగాలను పరిశుభ్రంగా వుండేటట్టు చూడాలని శానిటేషన్ సిబ్బందిని అదేశించారు. ఆసుపత్రిలో సెక్యూరిటి సిబ్బందికి సెక్యూరిటి మ్యాన్ పవర్ పెంచాలని సెక్యూరిటి ఏజెన్సీకి అదేశించారు. కార్యక్రమంలో సిఎస్ఆర్ఎంఒ డా.బి వెంకటేశ్వర్లు, డిప్యూటి సిఎస్ఆర్ఎంఒ డా.హేమనలిని, అడ్మినిస్ట్రేటర్స్ డా.శివబాల నగాంజన్, న్యూ డయాగ్నస్టిక్ మెడికల్ అఫీసర్ డా.సునీల్ ప్రశాంత్, నర్సింగ్ సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య



**బనగానపల్లె, నవంబర్29, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలం నందివర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో గల పలుకూరు గ్రామానికి చెందిన మోసు కాశింబీ(41) అనే వివాహిత పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు నందివర్గం ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య శుక్రవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు మోసు పలుకూరు గ్రామానికి చెందిన కామిని బాలుడు అలియాస్ జలజన్న కుమార్తె కాశింబీని అదే గ్రామానికి చెందిన మోసు సుబ్రహ్మణ్యంతో వివాహమైందని తెలిపారు. వివాహమై 22 సంవత్సరాలు అయినప్పటికి సంతానం కాకపోవడంతో వైద్యులకు చూపించిన ఎటువంటి ప్రయోజనంలేకపోవడంతో పిల్లలు పుట్టరని మనస్థాపం చెంది గురువారం రాత్రి ఇంట్లో కాశింబీ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. గమనించిన కుటుంబ సభ్యులు బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించగా కోలుకోలేక మృతి చెందినట్లు తెలిపారు. ఈ మేరకు మృతురాలి తండ్రి కామిని బాలుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య తెలిపారు.

## ఘనంగా పూర్వారాధన వేడుకలు



**మంత్రాలయం, నవంబర్ 29,ప్రభాతవార్త:** కర్ణాటకలోని నవబృందావన గడ్డలో వెలసిన శ్రీ పద్మనాభతీర్థుల పూర్వారాధన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.మంత్రాలయం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా స్వామివారి బృందావనానికి ఉదయం నుండే ప్రత్యేక పూజలు చేశారు.మంగళహారతి,మహా పంచామృతాభిషేకం తదితర పూజలు నిర్వహించారు.ముందుగా పీఠాధిపతికి సోదేవాదిరాజమఠం పీఠాధిపతి శ్రీ విశ్వవల్లభతీర్థులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి ఆశీర్వాదం పొందారు.

## పెన్షన్ల పంపిణీని పండుగలా నిర్వహించాలి..!

**– ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్**



**ఆలూరు,నవంబరు 29,ప్రభాతవార్త** టిడిపి నాయకులు,కార్యకర్తలు పెన్షన్ల పంపిణీని పండుగలా నిర్వహించాలని ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే పెన్షన్ కార్యక్రమం 1వ తేదీన ప్రారంభమవుతుందని కానీ ఒకటో తేదీ ఆదివారం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ముందస్తుగానే పించన్‌దారులకు శనివారం పించన్ పంచి పెట్టాలని ఆదేశాలు జారీ చేయడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగానే శనివారం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కావున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న పించన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రతిఒక్క కార్యకర్త పాల్గొని జయప్రదం చేయాలని వీరభద్రగౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సూచించారు.

## సైబర్ నేరాలలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**– అపరిచిత వ్యక్తులు చేసే ఫోన్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించొద్దు**

**– సీఐ అశోక్‌కుమార్**



**కౌతాళం, నవంబర్29, ప్రభాతవార్త;** సైబర్‌నేరాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అపరిచిత వ్యక్తులు చేసే ఫోన్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించరాదని కౌతాళం సీఐ అశోక్‌కుమార్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సైబర్ క్రైమ్ పట్ల పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మొబైల్ ద్వారానే 80 శాతం సైబర్‌నేరాలు జరుగుతున్నాయన్నారు. పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని సైబర్ నేరాలకు కొందరు అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలు అవగాహన పెంచుకుని ఇటువంటి మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చుట్టూ ఉన్న సమాజాన్ని కూడా జాగృతం చేయాలన్నారు. మహిళలు, చిన్నారులపై నేరాలు ఎక్కువయ్యాయన్నారు. విశృంఖల పాశవికమైన ఆలోచన విధానాల వల్ల ఇటువంటివి చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రమణారెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ సోమ్లానాయక్, పోలీసు సిబ్బంది మధు, నారాయణ, రామాంజనేయులు, వీరాంజనేయులు, పులిరాజా, నారాయణ, మంజునాథ్, రంగన్న, మద్దిలేటి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## యంసిహెచ్ హాస్పిటల్ నందు మెరుగైన సేవలందిస్తాం



**ఆదోని,నవంబరు 29,ప్రభాతవార్త** యంసిహెచ్ హాస్పిటల్ నందు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. శుక్రవారం యంసిహెచ్ హాస్పిటల్ నందు నూతన ఎంసిహెచ్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక నుండి హాస్పిటల్‌లో అన్ని సక్రమంగా జరుగుతాయని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని హాస్పిటల్ వచ్చేటువంటి వారు ఎలాంటి అపోహలకు పోకుండ వచ్చి వైద్యం చేయించుకోవాలన్నారు. అలాగే హాస్పిటల్‌లో పూర్తిస్థాయిలో నర్సులను ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. అదేవిధంగా డిఎంహెచ్ఓతో మాట్లాడి వెంటనే అవసరమైనటువంటి నర్సులను రిక్రూట్మెంట్ తొందరగా చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు,డెవలప్‌మెంట్ కమిటీ మెంబర్స్,అధికారులు పాల్గొన్నారు.

## సిబెళగల్ పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను పరిశీలించిన డీఎస్పీ

**సిబెళగల్, నవంబర్29, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిబెళగల్ పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎస్పీ పలు రికార్డులను పరిశీలించి పోలీసులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మండలంలో అక్రమ ఇసుక, అక్రమ మద్యం, కర్ణాటక మద్యం పై ప్రత్యేక దృష్టిసారించి తగు చర్యలు తీసుకోవాలని సీఐ, ఎస్ఐలకు సూచించారు. అలాగే మండలంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి పై ప్రత్యేక నిఘా ఉంచి అల్లర్లకు పాల్పడే వారి పై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ, ఎస్ఐ తిమ్మారెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సైబర్‌నేరాలు,చట్టాలపై ప్రతి విద్యార్థికి అవగాహన అవసరం

**-డీఎస్పీ ఉపేంద్రబాబు**



**గోనెగండ్ల నవంబరు 29 ప్రభాతవార్త** ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు,చట్టాల పట్ల ప్రతి విద్యార్థికి అవగాహన అవసరం అని ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్రబాబు అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని పెద్దనేలటూరు గ్రామంలోని ఉన్నత పాఠశాల నందు విద్యార్థిలకు అవగాహన కార్యక్రమంను పోలీసులు నిర్వహించారు.గ్రామ పెద్దలు డీఎస్పీ,సీఐ లకు ఘనంగా పూలమాలలు,శాలవాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ఉపేంద్రబాబు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అందుకు కష్టపడాల్సి వస్తుందన్నారు. మనం కన్నకలలను సాకారం చేసుకునేందుకు ఎదురయ్యే కష్టాను ఇష్టాంగా మర్చుకొని పోరాడాలన్నారు.ప్రతి విద్యార్థిని మహిళల కోసం ఉన్న చట్టాలను తెలుసుకోవాలని, మూడనమ్మకాలను నమ్ముకోరాదని తెలిపారు.చట్టాలను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సీఐ గంగాధర్,గ్రామ పెద్దలు వీరన్నగౌడ్, బసవరాజుస్వామి,శిల్పిశ్రీనివాసులు,శేషప్పనాయుడు,రామాంజినేయులు,గోపాల్,రాముడు,సోమన్న,నారాయణ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నగరవాటిక కొరకు స్థల పరిశీలన

**ఆదోని,నవంబరు 29,ప్రభాతవార్త**



నగరవాటిక కొరకు స్థలం ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని మండగిరి పంచాయతీ మరియు పరిసర ప్రాంతాల్లో అటవీ శాఖ, రెవెన్యూ, సర్వేయర్ సంబంధిత అధికారులతో కలిసి సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ క్షేత్రస్థాయిలో స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ టూరిజం డెవలప్‌మెంట్‌లో భాగంగా ఆదోని పరిసర ప్రాంతాల్లో నగరవాటికకు సంబంధించి అనువైన స్థల ప్రాంతాలను గుర్తించి స్థలం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ శివరాముడు,డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య,అటవీ శాఖ అధికారులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతి వేడుకలు

**బనగానపల్లె, నవంబర్29, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలోని రవ్వలకొండలో వెలసిన శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి దేవస్థానం నందు శుక్రవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు జరిగాయని దేవస్థానం క్షేత్ర వ్యవస్థాపక అధ్యక్షులు, ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ధర్మకర్త, విశ్వహిందు పరిషత్ ప్రచారకులు మరియు ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి భక్తులు వచ్చి దర్శనం చేసుకుని స్వామి కృపకు పాత్రులయ్యారన్నారు. ఉమ్మడి జిల్లాల నుండే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకోవడం జరిగిందన్నారు. హిందుమతానికి మూలస్తంభాలు దేవాలయాలని ఎందుకంటే ప్రవచనాలు గాని, సాంస్కృతిక కార్యక్రమాలుకాని, భగవద్గీత చదవడంకాని వంటి కార్యక్రమాలు దేవాలయాల్లో జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాగంటిపల్లె దస్తగిరి, కృష్ణయ్య, బనగానపల్లె శివ, పైపుల బెడదల రామచంద్రారెడ్డి, రమణారెడ్డి, శ్రీనివాసులు, దస్తగిరి, ప్రొద్దుటూరు నుండి శ్రీ దండి మునయ్య, దేవాలయ వారసురాలు దండి శ్వేత, దేవాలయ సెక్రటరీ రమణమ్మ, కడప నుండి మునికుమార్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

